నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 16, డిసెంబర్ 2023: పేజీలు: 04



## హనుమాండ్ల తిరుపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా

# మహా అన్నదానం

- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి..

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) - డిసెంబర్ 15:

**అన్నదానం** మహాదానమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ నేత హనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, యువజన నేత తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మిగతా 2లో..



## అచ్చంపేట ఎమ్మెల్యే ప్రజా భవన్‌లో

# వాస్తు పూజ

- గోపూజ హోమం క్యాంపు కార్యాలయంలో ప్రవేశం
- వాస్తు పూజ నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు..
- అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ
- ఘనంగా సన్మానించిన సంఘం నాయకులు

ఉమ్మడి మహబూబ్నగర్ (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ డిసెంబర్ 15

అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నూతనంగా ఎన్నికైన సందర్భంగా వారికి కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని ప్రజాభవంగా ప్రవరు ప్రకటిస్తూ క్యాంపు కార్యాలయంలో గోవు కుటుంబ సమేతంగా క్యాంపు కార్యాలయం ముందు గుమ్మడికాయ వేద మిగతా 2లో..



## రెండో రోజూ కొనసాగిన గిరిజన క్రీడాకారుల

# జోనల్ లెవల్ గేమ్స్

- హోరా హోరిగా ఆడిన అచ్చంపేట నల్లగొండ క్రీడాకారులు
- వ్యక్తిగత క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ బహుకరణ
- క్యాంప్ ఫైర్ నిర్వహించిన అధికారులు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా (నేటి ఫోకస్‌న్యూస్)-ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 15

అచ్చంపేటలో నిర్వహిస్తున్న జోనల్ లెవెల్ ఆటలు ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి ఆరు డివిజన్ల ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాల్లో ఉన్నటువంటి గిరిజన క్రీడాకారుల రెండో రోజు అథ్లెట్స్‌లో మిగతా 2లో..





## అచ్చంపేట ఎమ్మెల్యే ప్రజా భవన్‌లో

# వాస్తు పూజ..





(మొదటి పేజీ తరువాయి..)

పండితుల ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ప్రవేశించడం తదానంతరం క్యాంపు కార్యాలయంలో గోపూజ,హెూమము, అదే విధంగా వాస్తు పూజ చేయడం జరిగినది అదే విధంగా ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అచ్చంపేట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు

### క్యాంపు కార్యాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

అచ్చంపేట ఎమ్మెల్యే ప్రజా భవన్ క్యాంపులో వివిధ మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు హనుమాన్ స్వాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, డాక్టర్ అనురాధ వేద పండితుల సహాయముతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించడం జరిగినది తధా నంతరం స్వాములకు స్వయంగా బిక్ష వడ్డించ డం జరిగినది అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రజాభవన్ క్యాంప్ ఆఫీస్ లో అన్నదానం చేయడం జరిగినది.

### ఘనంగా సన్మానించిన గిరిజన సంఘం నాయకులు

అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజన సంఘం నాయకులు ఎమ్మెల్యే ప్రజా భవన్ దగ్గర చేరుకొని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ గారికి సంఘ నాయకులు అందరూ కలిసి పూల బొకే ఇచ్చి శాలువాలతో సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయ కులు ముడావత్ రాములు నాయక్, సభావాట్



బిచ్చియ్య నాయక్ , రామావత్ శ్రీరామ్ నాయక్ కుర్ర హనుమంతు నాగ నాయక్ మోహన్లాల్ నాయక్ రాత్లావత్ భరత్ నాయక్ శత్రు నాయక్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## హనుమాండ్ల తిరుపతి రెడ్డి పుట్టినరోజు సందర్బంగా

# మహా అన్నదానం



(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టిన రోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదిం చామన్నది ముఖ్యమని తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవ త్వం, దైవత్వమని తెలిపారు. అన్నదానం, రక్తదానం రెండు గొప్ప దానాలని, అన్నదానం సాటి మనిషి కడుపు నింపు తుందని,రక్తదానం సాటి మనిషి ప్రాణాలు కాపాడుతుందన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను ఝాన్సీ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కౌన్సిలర్లు భూసాని రాము,నర్సాటి గజానంద్,మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి,నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అశోక్ రెడ్డి,కొమరయ్య, ధరావత్ సోమన్న,జలకం శ్రీనివాస్, విజయ పాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సోమిరెడ్డి,మహేందర్,వెంకన్న యాదవ్,రామ్మూర్తి యాదవ్, నర్సయ్య,ముదసాని సురేష్ శ్రీనివాస చారి,రవి నాయక్,రాయిపల్లి రాజు,ప్రహ్లాదర్,లక్ష్మణ్, సురేందర్, తండా రవి,లింగన్న గౌడ్,బిక్షం నాయక్,మనోహర్,రాజేష్ యాదవ్, భరత్, హరికృష్ణ,అభిరామ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన గిరిజన క్రీడాకారుల జోనల్ లెవెల్ గేమ్స్





(మొదటి పేజీ తరువాయి..)

భాగంగా 100 మీటర్ల పరుగు పందెం అండర్ 17 బాయ్స్ లో అచ్చంపేట క్రీడాకారులకు మొదటి రెండు స్థానాల్లో గెలుపొందారు,కొండనాగుల బాలుర వసతి గృహము క్రీడాకారులు మొదటి స్థానంలో గెలుపొంది,రెండో స్థానంలో అచ్చంపేట బాలుర వసతి గ్రామం విద్యార్థి గెలుపొందారు, అదేవిధంగా ఖోఖో అండర్ 14 బాయ్స్ మొదటి స్థానం మహబూబ్నగర్ రెండో స్థానం నలగొండ గెలుచుకున్నారు అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ డివిజన్ 5 నాగర్ కర్నూల్ మొదటి స్థానం సాధించగా రెండో స్థానం డివిజన్ సిక్స్ అచ్చంపేటగెలపొందడం జరిగినది, అదేవిధంగా అండర్ 17 బాయ్స్ వాలీబాల్ నాగర్ కర్నూల్ మొదటి స్థానం సాధించగా రెండో స్థానంలో మహబూబ్నగర్ గెలపొందడం జరిగినది. అదేవిధంగా అండర్ 14 బాయ్స్ వాలీబాల్ లో మొదటి స్థానం మహబూబ్నగర్ స్థదించగా రెండో స్థానం నాగర్ కర్నూల్ గెలుపొందడం జరిగినది. అదేవిధంగా అథ్లెటిక్స్ లో భాగంగా ఆర్చరీ( విలువిద్య ) మొదటి స్థానం అచ్చంపేట డివిజన్ క్యాంప్ రాయవరం బంగారి గ్రూప్ సాధించగా రెండో స్థానం అచ్చంపేట డివిజన్ బాణాల సురేష్ గ్రూప్ గెలుపొందడం జరిగినది అదేవిధంగా అండర్ 17 కబడ్డీ అచ్చంపేట మరియు నలగొండ క్రీడాకారుల మధ్య హెూరా హెూరీగా కొనసాగిస్తూ మూడుసార్లు టైగా ముగిసి చివరగా అచ్చంపేట డివిజన్ గెలుపొందడం జరిగినది తదానంతరం



సాయంత్రము 5 గంటలకు గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ భీమ్లా నాయక్, జిల్లా ఏసిఎమ్ఓ తిరుపతి ద్వారా జోనల్ లెవెల్ లో ఉన్న అందరూ పీడీలు మరియు నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న సిబ్బంది సహకారముతో రెండు గంటల పాటు క్యాంప్ ఫైర్ నిర్వహించడం ద్వారా అక్కడ ఉన్న గిరిజన బాలబాలిక క్రీడాకారులు మరియు క్షేమ శాఖ సిబ్బంది అందరూ ఆటపాటలతో నృత్యాలు చేసి కోలాహలంతో కేరింతలతో సంతోషము వ్యక్త పరచడం జరిగినది ఇలాంటి క్యాంపైర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న అలసట మరియు అక్కడ ఉన్న దుష్టశక్తులన్నీ పోతాయని క్రీడాకారుల నమ్మకం అదేవిధంగా వ్యక్తిగత





ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ కూడా బహుకరించడం జరిగినది

## వికలాంగుల సంక్షేమ మంత్రిత్వ శాఖ

# ఏర్పాటు చేయాలి

- వికలాంగుల సంక్షేమ కార్యాలయాల్లో ఏడీతో సహా ఉద్యోగ సిబ్బందిని వికలాంగులతో భర్తీ చేయాలి
- నల్లెల్ల రాజయ్య కన్వీనర్
- వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ..



**హన్మకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 15:** జిల్లా కేంద్రం లోని వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహించిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలకు హాజరైన అనంతరం.. రాష్ట్ర వ్యాప్తంగ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటైన సమావేశంలో వి-జాక్ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం కొలువు దీరిన ప్రజా ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చెయ్యడం జరిగింది..అంతే గాకుండా గత ప్రభుత్వం చేసిన వివక్షతకు ప్రధానంగా ఏండ్ల తరబడి మహిళా,శిశు సంక్షేమ శాఖ లో విలీనమై న వికలాంగుల సంక్షేమ శాఖను వి-జాక్ దశల వారీ పోరాటాల వల్ల వికలాంగుల సంక్షేమ శాఖ విభజన జరిగి నేటికి సంవత్సరం గడిచినా ఇంతవరకు స్వంత కార్యాలయాలను ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు.ప్రస్తుత నూతన ప్రజా ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం దృష్ట్యా ప్రతి జిల్లాలో ప్రత్యేక వికలాంగుల సంక్షేమ కార్యాలయాల ఏర్పాటుతో సహా కార్యాలయ ఉద్యోగులైన ఏడి సిబ్బందిని వికలాంగుల తోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు. ఆరేండ్లుగా పెండింగులో వున్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ వికలాంగుల జీవితాల్లో వెలుగుల పూలు పూయించాలని కోరుతున్నామ న్నారు..ఈ కార్యక్రమం లో బి.ధనుంజయ్ కుమార్,సయ్యద్ అసద్.ధనుంజయ్ ,మహేందర్, వీరన్న,నరేశ్ ,ఉప్పలయ్య, శ్రీనివాస్ ,నాగ రాజు తదితరులు పాల్గొన్నారు .





## ఎమ్మెల్యేని కలిసిన రాజధాని ల్యాబ్స్ ఎండీ

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 15:** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డిని మండలంలోని వావిలాల వాసి, రాజధాని ల్యాబ్స్ (క్వాలిటీ కంట్రోల్) ఎండీ అనపర్తి రాజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఝాన్సీరెడ్డి నివాసంలో శుక్రవారం రాజ్ కుమార్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హయాంలో పాలకుర్తి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని రైతులు, మహిళలు, నిరుద్యోగులు, యువకులు.. ఇలా ప్రతి వర్గానికి మేలు జరిగేలా చొరవచూపాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. కాగా పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి దేవన్న ఆధ్వర్యంలో రాజ్ కుమార్, బాబు, యాసరపు క్రిష్ణ తదితరులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డిని కలిశారు.





## వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో హనుమాండ్ల తిరుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 15:** పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమా%శీ%డ్ల తిరుపతిరెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనం నందు తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో తిరుపతిరెడ్డి కేక్ కట్ చేయించడం జరిగింది.ఈ శుభ పరిణామాన్ని ఉద్దేశించి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. నా పుట్టినరోజు వేడుకలను మీ అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందాన్నారు..ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు విలేకరులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది..అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరి తరపున, జన్మదిన శుభాకాంక్షలు తెలపడమే కాకుండా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో వెల్తూరి పూర్ణచందర్, ఎండి అమీర్, బందు మహేందర్, పెందోట కిషన్,శ్రీనివాస్ కార్తీక్,యశ్వంత్,గాడి కృష్ణ, నవీన్,సుంచూ సంతోష్ తదితరులు పాలొగొన్నారు..



## ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, (ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 15:** ఈ రోజు హైదరాబాద్ అసెంబ్లీ లో స్పీకర్ ఛాంబర్ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొనం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజా ఆదరణ పొందిన బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, మిర్యాలగూడ నియోజకవర్గ బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- కోనేరు సంస్థ కోఆర్డినేటర్ ఇస్మాయిల్

**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 15** కోనేరు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి అమ్రాబాద్ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి, పెట్రాల్ చేన్,మద్దిమడుగు,సార్లపల్లి మరియు ఎర్రపెంట గ్రామాలలో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని కోనేరు సంస్థ కోఆర్డినేటర్ ఎండి ఇస్మాయిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ఈ కార్యక్రమం చెంచుల జీవనోపాదులు మెరుగు చేయాలనే ఉద్దేశ్యం అలాగే వీరికి ఈ వ్యవసాయ పనిముట్లు లేక తమ భూములను వేరే వారికి లీజుకు ఇస్తున్నారు.కావున వీరే సొంతంగా భూములను సాగు చేసుకొని తమ జీవన విధానం కొనసాగాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కోనేరు సంస్థ కో ఆర్డినేటర్ మరియు సురేష్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు. పారలు-20,గడ్డపారలు-30,గంపలు-50గన్ పంపు-5,నల్లిగొర్రు-5,డ్రమ్ములు-10 టార్పాలిన్ కవర్లు-20 వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.

